# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం | 14 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 11




కాంగ్రెస్‌లో లొల్లి...బయటపడిన విభేదాలు 2లో

# నేడు మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ రాక

## ఖమ్మం మెడికల్ కాలేజీ ప్రారంభం మమత సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు





**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** జిల్లాకు గురువారం రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ రానున్నారు. ఖమ్మంలో ముస్తాబైన ప్రభుత్వ మెడికల్ కాలేజీని వారిద్దరూ ప్రారంభించనున్నారు. అనంతరం మమత ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగనున్న సిల్వర్ జూబ్లీ వేడుకల్లోనూ, మాజీ ఎంఎల్‌ఏ, మాజీ ఎంఎల్‌సి పువ్వాడ నాగేశ్వరరావు జన్మదిన వేడుకల్లోనూ పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వారిద్దరూ ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఖమ్మం చేరుకోనున్నారు.





# వైద్య రంగానికి హబ్ గా నిలువనున్న ఖమ్మం..

## 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాట్లు పూర్తి
## ఈ విద్యా సంవత్సరంలో 100 సీట్లతో తరగతులు ప్రారంభం..
## నేడు ప్రారంభించనున్న మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం బ్యూరో) :** ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. పాత కలెక్టరేట్, రోడ్డు భవనాల శాఖ కార్యాలయం కలుపుకొని 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ వైద్య కళాశాలను ప్రారంభించనున్నారు.

కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023–24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన దరిమిలా తరగతుల నిర్వహణకు సిద్దంగా ఉంది. ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో తరగతులు ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయింది. పాత కలెక్టరేట్ భవనాన్ని రెన్నోవేషన్ చేపట్టి, రూ.8.5 కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్లు గా, పాత పౌరసరఫరాల కార్యాలయం, ఇవిఎం గోడౌన్ ను మ్యూజియం, బయో కెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హేమటాలజీ, అంఫిబియా ల్యాబ్ లు, డిసిక్షన్ హాల్, లెక్చర్ హాళ్లు, పాత గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయంలో బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, పాత రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో బాలికల హాస్టళ్లుగా తీర్చిదిద్దారు. ల్యాబ్ లకు సంబంధించి పరికరాలు, కళాశాలకు సంబంధించి ఫర్నీచర్, కంప్యూటర్ సామాగ్రి అంతా ఏర్పాటు పూర్తయింది. అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తయింది. ప్రభుత్వ వైద్య కళాశాల కు ప్రభుత్వం 6 గురు ప్రొఫెసర్లు, 5 గురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 27 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను కేటాయించగా, వారందరూ విధులకు రిపోర్ట్ చేశారు. ఇప్పటికే కళాశాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.166కోట్లను మంజూరు చేసింది. ఖమ్మం ఆసుపత్రిలో ఉన్న అధునాతన పరికరాలు, సౌకర్యాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్, 8లో..



# బస్ సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులకు ఇబ్బందులు

## -జి.కే బంజర, టేకులతండ బస్ రూట్ సర్వీస్ లను కొనసాగించాలి
## -డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ డిమాండ్.
## -ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి వినతి

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** బస్ సౌకర్యాలు సరిగా లేక చదువుకోడానికి ఖమ్మం వచ్చి వెళ్ళడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే జి.కే బంజర, టేకులతండ బస్ రూట్ సర్వీస్ లను కొనసాగించాలని లేకుంటే డిపోనీ ముట్టడిస్తామని డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, యస్యఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వి.రాజు హెచ్చరించారు. స్థానిక కొత్త బస్టాండ్ లో ఆధ్వర్యంలో డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావుకి బుధవారం వినతిపత్రం అందచేశారు. వెంటనే స్పందించిన డి.యం సర్వీస్ లను రెండు, మూడు రోజులలో పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సదర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పదేళ్లగా ప్రతిసారి చిమ్మపుడి గ్రామం మీదుగా నడుస్తున్న జి. కే బంజర బస్ ని కావాలనే డిపో అధికారులు రద్దు చేస్తున్నారని, ప్రతి సారి విద్యార్థులు ఆందోళనలు చేస్తే తప్ప మళ్ళీ పునరుద్ధరించడం లేదనీ వారు ఆవేదన వ్యక్తంచేశారు. బస్ రూట్ సర్వీసులను ఇలా ఉన్నట్టుండి రద్దు చేయడం ఫలితంగా విద్యార్థులు రోజుకి వంద రూపాయలు చెల్లించి కళాశాలలకు రావల్సి వస్తుందన్నారు.



పుటన్ తండా మీదుగా టేకులతండా రూట్ లో నడిచే బస్ వారంలో రెండు రోజులు మాత్రమే వస్తుందని తెలిపారు. వెంటనే జి.కే బంజర, టేకులతండ బస్ రూట్ సర్వీస్ లను కొనసాగించాలని, లేకుంటే డిపోనీ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు సాధిక్, నవీన్, గణేష్, జనార్ధన్, గాయత్రి, రమ్య, శ్రీ లక్ష్మి, మధు, వీరబాబు, గోపీనాథ్, నంద కిషోర్, ప్రసాద్, రఘు, గణేష్, అఖిల్, నిఖిల్, నరేందర్, పవన్ కళ్యాణ్, గణేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న ఆశయాలను ముందుకు తీసుకుపోతాం

## సంతాప సభలో మాట్లాడుతున్న న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పిండిప్రోలు గ్రామ సీనియర్ నాయకులు అఖిలభారత రైతుకూలీ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు రామనబోయిన శ్రీను ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మధు పేర్కొన్నారు. పింద్రిపోలులో గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన బుధవారం జరిగిన సంతాప సభలో మధు మాట్లాడుతూ తండ్రి వీరస్వామిని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనలో శ్రీనన్న పయనించి ప్రతిఘటన పోరాట లైను బలపరిచి నేటి వరకు న్యూడెమోక్రసీ రాజకీయాల వైపే పని చేశాడని కొనియాడారు. దేశంలో, రాష్ట్రంలో మోడీ, కేసీఆర్ ఫాసిస్టు విధానాలను తీసుకొస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా పోరాడినప్పుడే మనం శీనన్నకిచ్చే ఘనమైన నివాళులని వారు అన్నారు. ఈ సంతాప కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పార్టీ సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు సిపిఐ (ఎంఎల్) ప్రజా పంద జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు




మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు (ఏఐకేఎంఎస్) అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి, వై ప్రకాష్ ప్రగశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పార్టీ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగు నాగయ్య, పప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# అమరుల ఆశయాలను సాధిద్దాం

## – సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** నేలకొండపల్లి భూమికోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలోని అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు అవ్వాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లి మండలంలో సిపిఐ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 11 నుంచి 17 వరకు జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు, ఖమ్మం తొలి శాసన సభ్యులు కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య చిత్రం పటానికి,స్థూపానికి భాగం, పోటు,దండి ,మౌలానా పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ మండల సినియర్ నాయకులు నంభూరి నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనను అంతం చేసేందుకు కమ్యూనిస్టులు గేరెల్లా పోరాటాలు చేశాయన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పీడిత ప్రజల విముక్తి ధ్యేయంగా ఉద్యమం ఉవ్వెత్తున సాగిందన్నారు. ఆనాటి రోజులనే నైజాం ప్రభుత్వం కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య ను పట్టిస్తే 10వేల రూపాయలను బహుమతిగా ప్రకటించిందన్నారు. అయినా ఆయన పోరాటం ఆగలేదన్నారు. కర్నాటి స్ఫూర్తితో ఈనాటి ప్రభుత్వాలు ఆగడా



లపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లబోయిన ఉపేందర్ .మండల సహాయ కార్యదర్శులు పాల్తియ శ్రీను, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఏవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పాలపాటి అశోక్ మండల నాయకులు కనక బండి సీతారాములు, మేకల పుల్లయ్య రావెల కృష్ణ, అయోధ్య ,మాధవరావు, కృష్ణ మల్లయ్య, పుల్లయ్య, నారాయణ, వెంకన్న. కేవైఎఫ్ మండల్ నాయకులు బాలిన కృష్ణ రాజు. పెద్దపాక నాగరాజు. బోల్లం ఉపేందర్ .వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

# సమీక్ష సమావేశానికి కాంగ్రెస్ శ్రేణులు

## మట్ట దంపతుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**కల్లూరు, సెప్టెంబర్ 13( మనం న్యూస్):** సెప్టెంబర్ 17 న నిర్వహిస్తున్న విజయభేరి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ పార్టీ



జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహిస్తున్న కాంగ్రెస్ ముఖ్య నేతల సమీక్ష సమావేశానికి సత్తుపల్లి నియోజకవర్గము నుండి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద రాగమయి దంపతుల ఆధ్వర్యంలో భారీ కార్ల ర్యాలీతో సంజీవ్ భవన్ కు బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం తధ్యమేనని, సోనియమ్మ రాకతో తెలంగాణలో కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజలకు చేరవేసే విషయంలో దయానంద్, రాగమయి దంపతులు గడపగడపకు కాంగ్రెస్ , షాప్ టు షాప్ వరంగల్ డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్ లను వినూత్న రీతిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోనియాగాంధీ విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

# అవయవ దానాన్ని ప్రోత్సహించండి

**ఏన్కూరు, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** అవయవ దానాన్ని ప్రోత్సహించాలని మండల ఎంపీపీ ఆరేం వరలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి భూక్య రాములు ఆధ్వర్యంలో అవయవ దాన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



ఎంపీపీ వరలక్ష్మి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చిర్రా రుక్మిణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చేత వైద్యాధికారి రాములు అవయవ దాన ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో చాలామంది రోగులు, వికలాంగులకు అవయవ మార్పిడికి అవసరమైన అవయవాలు, కణజాలాలను మరణాంతరం దానం చేయడం ద్వారా మరొకరికి పునర్జన్మను ఇచ్చిన వారమవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను, ఇతరులను అవయవ దానం చేసేలా ప్రోత్సహించాలని, దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరకుల్ల వెంకటేశ్వర్లు, రెంటపల్లి నారాయణ, వజనేపల్లి దర్గయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

**మధిర, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని, వెంటనే విడుదల చేయాలని ఖమ్మం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం డిమాండ్ చేశారు.



బుధవారం మధిరలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విజనరి లీడర్ నారా చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ ఉద్యోగస్తులకు న్యాయం చేయాలి

## జడ్పీ చైర్మన్ కు వినతి పత్రం అందచేత

**మధిర, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఉపాధిహామీ పధకంలో గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న 3874 మంది ఉద్యోగులకు జీవో నెంబర్ 11 ప్రకారం పే స్కేల్ వర్తింప చేసే విధంగా సీఎం కేసీఆర్ కు, ఆర్థిక శాఖ తన్నీరు హరీష్ రావు కి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని



కోరుతూ ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజుకి ఉపాధిహామీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్య ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నదని, ఆర్థికశాఖ, రవాణా మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్ళి పే స్కేల్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సూదిని జానకిరామ్ రెడ్డి, పేరసాని అరుంధతి, రేలచర్ల అనిల్ కుమార్, మందా నాగేశ్వరరావు, జీ.చిన్న శాంతయ్య, సుగ్గాల గిరిష్, సుజాత పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ బీఎస్పీ నిరసన దీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (మనంప్రతినిధి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్ లోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద బుధవారం నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా గెలిచాక విలేకరులకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి నెల రోజుల్లో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తానని నాలుగున్నర ఏళ్ళు గడిచిన నేటికి అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ ఏడాది జనవరి 12వ తేదీన కలెక్టర్ కార్యాలయ ప్రారంభానికి విచ్చేసిన కేసీఆర్ నెల రోజుల్లో జర్నలిస్టులకు ఇస్తానని హామీని తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. తక్షణమే జిల్లాలో ఉన్న విలేకరులకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం బస్టాండ్ సెంటర్లో చేపట్టిన బీఎస్పీ రిలే దీక్షలను టీయూడబ్ల్యూజే, ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయకుమార్ ప్రారంభించారు. దీక్షలకు సీనియర్ పాత్రికేయులు పోతు రాజేందర్, నవ



తెలంగాణ జిల్లా స్టాఫర్ డి.వెంకటేశ్వర్లు, మన తెలంగాణ జిల్లా స్టాఫర్ లక్ష్మణ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి పీ.సూరిబాబు, జీ.వెంకటేశ్వర్లు సీఎచ్ నర్సింహారావు,సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు ఏజే శ్రీనివాస్,మహేష్ కుమార్, నాగచంద్ర, కొండ జంపన్న మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రవీందర్ తదితరులు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ దీక్షలో బిఎస్పీ జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

**కరకగూడెం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని పలు పంచాయతీలో ఎంపీపీ రేగా కాళిక, నవీన్ బాబు బిఆర్ఎస్ నాయకులు పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అపదలో ఉన్నవారికి, ఆర్థిక ఇబ్బందులతో పడుతున్న పేద కుటుంబాలకు నవీన్ ఆర్మీ కొండంత అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ బుద్దిరాజు నవీన్ బాబు తెలిపారు. రేగా కాంతారావు ఆదేశాలతో మండలంలోని పేదవారికి అండగా ఉంటామని వారు తెలిపారు. కొమరం లక్ష్మి, సోమిరెడ్డి ముత్తమ్మ, అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.విషయం తెలుసుకున్న నవీన్ బాబు మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,దిశదినకర్మలకు 50 కేజీల బియ్యం,5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.గ్రామాల్లో ఉన్న పేద కుటుంబాలకు మా వంతు సహాయ,సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య,ఎంపీపీ రేగా కాళిక,స్థానిక సర్పంచు పాయం నర్సింహారావు,ఎఎంసీ వైస్ ఛైర్మన్ కొమరం రాంబాబు,మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్,బోడ రవి,యలగొండ వెంకట్,వల్లభనేని రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు వ్యక్తులపై గుడుంబా కేసు నమోదు...

**గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు : ఎస్ఐ రాజారామ్**



**కరకగూడెం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కరకగూడెం మండలం పరిధిలోని కలవల నాగారం దేవన గారం గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులపై గుడుంబా కేసు నమోదు చేశామని కరకగూడెం ఎస్సై రాజా రామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కలం నరసింహారావు గ్రామం కలవల నాగారం అనే వ్యక్తిపై2.పోలం వెంకట నర్సమ్మ దేవర నాగారం3. తోలం లక్ష్మి దేవరనాగారం అనే వ్యక్తులు నిషేధిత గుడుంబాను అమ్ముతున్నారని సమాచారం పై దాడి చేసి వారిని పట్టుకోవడం జరిగింది. అనారు .ఈ వ్యక్తులపై కేసు నమోదు దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు. ఇట్టి వ్యక్తులపై సంవత్సర కాలం పాటు సత్ ప్రవర్తనకు హామీ కొరకు తాసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నిషేధిత గుడుంబా అమ్మిన తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థికసాయం

**పాల్వంచ. సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** మిత్రుడి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిఖ సాయం అందించిన ఘటన ఇది. మండలంలోని బొల్లోరుగూడెం జెడ్పీహెచ్ఎస్ఎస్ 2001-2002 టెన్త్ క్లాస్ చదివిన పసులూరి అనిల్ గతకొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. ఆయనకు పాప, బాబు ఉన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వారికి స్నేహితులు అంతా కలసి 38 మంది 1,00,000/-ఒక లక్ష రూపాయలు సమకూర్చి పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. అందుకు సంబంధించిన బుక్స్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారు ఎస్.కె.షఫీ ఆర్.అనిల్ ఎస్.రంజిత్ బి.చందర్ జి.శ్యామ్ జి.గోపాలకృష్ణ ఎం.శ్రీను పాల్గొన్నారు



# తోగ్గూడెం పంచాయితీని సర్పంచులు ఆదర్శంగా తీసుకోవాలి

## డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల

**పాల్వంచ, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, ఉత్తమ పంచాయతీగా ఎంపికైన తోగ్గూడెంను ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహించాలని డీసీఎంఎస్, వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని తోగ్గూడెం పంచాయతీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా బుధవారం కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ల చేతుల మీదుగా సర్పంచ్ బాదావత్ శాంతి,కార్యదర్శి గుగులోత్ రవికుమార్ అవార్డును అందుకున్నారు. అవార్డు రావడాన్ని అభినందిస్తూ కొత్వాల సర్పంచ్, కార్యదర్శులకు శాలువా, బొకేలతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తోగ్గూడెం పంచాయతీ నిర్వహణ స్ఫూర్తితో అన్ని పంచాయతీల పాలకవర్గాలు పారిశుధ్య చర్యలపై, అభివృద్ధిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోగ్గూడెం గ్రామ పెద్దలు జరుపుల మోహన్, జరుపుల కిషన్, బాదావత్ శ్రీను,కేలోత్ బాలుతదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ని కలిసిన గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13 (మనంప్రతినిధి):** నూతనంగా కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన డి. కిరణ్ బాబుని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం తో మరియు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ వీరన్న ప్రెసిడెంట్, వాంకుడోత్ హీరా లాల్ సెక్రటరీ, ఏ శ్రీనివాస్ డివై ఎస్ ఈ, భూక్య వెంకట్రాం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, దార బీమయ్య, నునవత్ రమేష్, మేఘనద్ , బాబులాల్ సింగరేణి గిరిజన ఉద్యోగ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 300 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత విశ్వసనీయ సమాచారం మేరకు పిడిఎస్ రైస్ లోడు తో వస్తున్నటువంటి లారీని బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామం లో బస్టాండ్ సెంటర్ లో పట్టుకున్నారు. డ్రైవర్ని, పక్కన వ్యక్తిని విచారించగా డ్రైవర్ పేరు సదాశివ, గణేష్ చంద్రదే, మల్కనగిరి జిల్లా అని తెలిపారు. వీరిద్దరూ కలిసి పాల్వంచ నరిగే రవీంద్రనాథ కి చెందిన శ్రీ రామాంజనేయ రైస్ మిల్లులో 300 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ లోడ్ చేసి ఒరిస్సా రాష్ట్రం మల్కానగిరి జిల్లాకు తరలిస్తున్నామని చెప్పారు.. సివిల్ సప్లై డిటి పిడిఎస్ రైస్ అని నిర్ధారించుకున్న తర్వాత వీరి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. ఈ రైడ్ లో ఎస్ఐలు రాజ్ కుమార్ నాగ బిక్షం,ఏఎస్ఐ అప్పారావు, పి.సి.లు దుర్గారావు, మల్లికార్జున్ లు పాల్గొన్నారు

# ఇల్లందు మున్సిపల్ కమిషనర్గా డిఇకి అదనపు బాధ్యతలు



**ఇల్లందు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గా బుధవారం డి ఈ నవీన్ కుమార్కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు నవీన్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. జులై 27న కమిషనర్ బాధ్యతలు చేపట్టిన ఏఈ కుమారస్వామి.. నుంచి డి ఈ నవిన్ బుధవారం చార్జి అప్పగించారు.. అతి తక్కువ కాలంలో అదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మరొకరికి బాధ్యతలు అప్పగించడంలో మర్మమేమిటిని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఈకార్యక్రమంలో ఏఈ శంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకుషావలి ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆదివాసీల హక్కులు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** భద్రాచలం పట్టణంలో నిర్వహించబడుతున్న ఆదివాసీ జాతీయ సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం అయోమయ పరిస్థితిలో ఉందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని మారుద్దామని కొందరు రాక్షసత్వ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వాటన్నిటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే మనం అందరం కలిసికట్టుగా పోరాడాలని పేర్కొన్నారు. జవహర్లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ ,రాజీవ్ గాంధీ వంటి నాయకుల ముందస్తు చర్యలే ఈరోజు మనం స్వేచ్ఛగా బతకడానికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి
# ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులు జారీ
### – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 13 (మనంప్రతినిధి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులు జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . బుధవారం పాల్వంచ కమ్యూనిటి హెల్త్ కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ఢిల్లీ నుండి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదిముర్ము వర్చువల్ ద్వారా ప్రారంభించారు . ఈ ప్రారంభ కార్యక్రమానికి పాల్వంచ కమ్యూనిటి హెల్త్ కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు , ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ముక్కంటేశ్వరావు , ప్రోగ్రాం అధికారి డాక్టర్ మణికంఠరెడ్డి తదితరులు పాల్గొన్నారు . కార్యక్రమం ప్రారంభం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు . జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని , దీనికి అదనంగా ఆయుష్మాన్ భవ ద్వారా ఆరోగ్య కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు . ఈ పథకాన్ని మూడు విభాగాలుగా విభజించామని , ఆయుష్మాన్ ఆప్కే ద్వార్ , ఆయుష్మాన్ సభ , ఆయుష్మాన్ మేళాలు ద్వారా ప్రతి గుమ్మం సమాచారం చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు . ఆయుష్మాన్ మేళా కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు . ఆయుష్మాన్ సభలు ద్వారా అన్ని గ్రామాలు , పట్టణాల్లో గ్రామసభలు నిర్వహించి నమోదు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు . తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరిని నమోదు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు . ఈ నెల 17 వ తేదీ నుండి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు . ఈ పథకంలో నమోదైన వారికి 5 లక్షల రూపాయల విలువ గల వైద్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు . ఏ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తారో ముందస్తుగా షెడ్యూలు ప్రకటిస్తారని , అట్టి షెడ్యూల్ ప్రకారం ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని చెప్పారు . ఆరోగ్య మిత్ర కార్యకర్తలు అర్హులైన తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబ నమోదు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు . ఈ పథకం వల్ల యూనివర్శల్ హెల్త్ కవరేజి లభిస్తుందని చెప్పారు .

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే
# రైతులకు రెండు లక్షల రుణమాఫీ
### – టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ – రామవరంలో గడప గడపకు కాంగ్రెస్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో 8,9,10వ వార్డుల్లోగడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమము నిర్వహించారు. కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లెపల్లి రాజా ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు తిరుగుతూ, కరపత్రాలు ఇచ్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మహిళలు బి.అర్.యస్ ప్రభుత్వం వల్ల పడుతున్న ఇబ్బందులు చెప్పుకొని తమ ఆవేదనవ్యక్తం చేశారు. వారి బాధలు వింటూ, వారికి భరోసా ఇస్తూ కొన్ని రోజులలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రతి మహిళకు మంచి జరుగుతుందని తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయల సహాయం, అంబేత్కర్ అభయహస్తం క్రింద యస్సీ ఎస్టీ కుటుంబానికి పన్నెండు లక్షల రూపాయలు అందిస్తుందని, వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికీ ఫీజ్ రియంబర్స్ మెంట్ చేయూత పథకం ద్వారా ప్రతి నెల నాలుగువేల రూపాయలు, పేద బడుగు బలహీనవర్గాలకు నాయ్యం జరుగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుందని ఎడవల్లి తెలిపారు.కె.సి.అర్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా కాంగ్రెస్ పార్టీ గెలుపును అపలేడని, కాంగ్రెస్ పార్టీ అంటే ఒక మహా సముద్రం ఆ సముద్రంలో బిఆర్ఎస్ పార్టీ కొట్టుకొని పోవడం ఖాయమని ఎడవల్లి తెలిపారు.ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సారంగా ఫణి, జెట్టి మోహన్, హరిసింగ్, వాలి, మేకల హరీశ్, పట్టణ మహిళ మైనార్టీ అధ్యక్షురాలు జేరినా, లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, చుంచుపల్లి మహిళ బీసీ సెల్ అద్యక్షురాలు రాజ్యలక్ష్మి,పట్టణ నాయకురాలు చంద్రకళ, రామవరం మహిళ నాయకురాళ్ళు, యూత్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# అంగన్వాడి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** అంగన్వాడి టీచర్స్ చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివాసి సేన అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఊకే రవి సంఫీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని అంగన్వాడి టీచర్స్ చేస్తున్న న్యాయబద్ధమైన డిమాండ్లను రాజ్యాంగానికి,చట్టాలకు లోబడి పరిష్కరించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిన క్రమంలో ఎక్కువ భారం పడి తక్కువ వేతనం వస్తుందున దానికి సరైనా సౌకర్యాలు నిత్యవసర వస్తువులు అందలేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారుతుందని దీనిని వెంటనే ప్రభుత్వం పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని లేని పక్షంలో ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు అంగన్వాడీ టీచర్లు పోరాటాలు నిర్వహించాలని వారికి ఆదివాసి సేన కమిటీ ఎల్లప్పుడూ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వగ్గెల రామకృష్ణ మండల అధ్యక్షులు సొందెం సుమన్ కార్యదర్శి పునెం రమేష్ నాయకులు పాల్గొన్నారు

## నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రత్యూష



**భద్రాచలం, సెప్టెంబర్ 13( మనం న్యూస్):** ఐటీసి పిఎస్పిడిలో ఉద్యోగిగా పనిచేస్తున్న వెంకట రామయ్య కుమార్తె దేవిరెడ్డీ ప్రత్యూష నీట్ లో ఉత్తమ ప్రతిభను కనబర్చి, ఒపెన్ క్యాటగిరిలో 510 మార్కులతో,రాష్ట్ర ర్యాంక్ 2031 సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల కొత్తగూడెం నందు సీటు సాధించింది. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలని అకాక్షించారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఐ ఎన్ టీ యూ సి,మిత్రపక్షాల అధ్యక్షులు గోనె రామారావు,ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, యూనియన్ సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, ఎంప్లాయిస్ ఉన్నారు.

## హోమియో ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**భద్రాచలం ,సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఆయుర్వేదిక్ యునాని ఆసుపత్రి , హోమియో ఆసుపత్రులు ఇంటిగ్రేటెడ్ యోగ సెంటర్ ను ప్రారంభించిన భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, చైతన్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న సంద్రలబోడు సర్పంచ్



**అశ్వపురం , సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల , కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయం లో అశ్వాపురం మండలం సంద్రల బోడు సర్పంచ్ కుంజా రామారావు, పంచాయతీ సెక్రెటరీ పూజకు ప్రశంస పత్రం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, ఎంపీడీవో వరప్రసాద్, ఎం పీ ఓ శ్రీనివాస్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు అవగాహనా సదస్సులో పాల్గొన్న ఎంపీపీ



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట గ్రామంలోని స్థానిక వికెడివి కళాశాల నందు నిర్వహించిన ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా మీ ఓటు హక్కు నీ వినియోగించుకోవాలని, అలాగే ఈ సంవత్సరం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటరుగా నమోదు చేపించుకోవలని వచ్చే ఎన్నికలలో మొత్తం 6 సార్లు మిమి ఓటు నీ వినియోగించుకోవచ్చని, భావి తరాలు దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎంచుకోవాలని విద్యార్థులకు తెలియజేసిన అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస రావు,కళాశాల ప్రిన్సిపాల్ శేషు బాబు పాల్గొన్నారు.

## బిజెపి బస్సు యాత్ర సన్నాహక సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని బిజెపి కార్యాలయంలో ఈనెలాఖరులో భద్రాచలం నుండి ప్రారంభమయ్యే బస్సు యాత్ర సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు యాత్ర ఇన్చార్జి పాపారావు పాల్గొన్నారు మరియు రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.రంగా కిరణ్, ఈ వి రమేష్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాస్, పుల్లారావు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆకుల నాగేశ్వరరావు, నరేంద్రబాబు, జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం శ్రేణుల మౌన ప్రదర్శన
### అంబేద్కర్ విగ్రహానికి వినతి

**ఇల్లందు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా, అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసి జైలుకు పంపిన తీరుకు నిరసనగా నల్ల రెబెన్లు కట్టుకొని,తెలుగుదేశం శ్రేణులు



పాత బస్టాండ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బుగ్గవాగు బ్రిడ్జి మీదుగా కొత్త బస్టాండ్ దగ్గర ఉన్నా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహరించారు. అనంత రం ప్రజాస్వామ్యంని కాపాడాలని వినతిపత్రం అందించి, నిరసన తెలిపారు కార్యక్రమంలో ముద్రగడ వంశీ, చాందావత్ రమేష్ బాబు, వేమూరి సల్మాన్ రాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దుర్మార్గపు చర్యను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల రాజేందర్ గౌడ్ నిరసన,శ్యామ్ తీవరి, అయ్యోరి నాగరాజు,కొబ్బరి శివ, దగ్గుల లింగయ్య,కంది రవి, మోహన్ లోద్,నూక వెంకటేశ్వర్లు, సుదర్శన్,నర్సింహా రావు,భాస్కర్ రావు,సింధు రమేష్, పొదిలా శ్యామ్,వాడ సంజయ్, ముక్కు శ్రీ వెద్, వాసం వినీత్,శ్రీహరి, సాయిరాజ్,రవితేజ, సంపత్, సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగరేణి రెండవ దశ సోలార్ ప్లాంట్ల ప్రి బిడ్ కు 10 కంపెనీల హాజరు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 13 (మనంప్రతినిధి):** సింగరేణి సంస్థ చేపడుతున్న రెండవ దశ 232 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశానికి దేశవ్యాప్తంగా 10 కంపెనీల వారు హాజరయ్యారు. వీటిలో టాటా సోలార్ పవర్ తో పాటు, ఎన్రిచ్ ఎనర్జీ, నోవాస్ గ్రీన్ ఇంజనీరింగ్, ఎర్త్ ఇన్ ప్రాజెక్ట్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని సింగరేణి చేపట్టనున్న 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్లల నిర్మాణ విధివిధానాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సింగరేణి సోలార్ సారథ్య బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కె శ్రీనివాస్, జనరల్ మేనేజర్ (సోలార్) జానకిరామ్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ 8 ఏరియాలల్లో చేపట్టనున్న సోలార్ ప్లాంట్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మొత్తం 232 మెగావాట్లకు సంబంధించి మూడు టెండర్లుగా నిర్మాణ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ ప్రదేశాలను, అక్కడికి గల రవాణా సౌకర్యాలు నిర్మాణ ఏజెన్సీలు స్వయంగా పరిశీలించవచ్చని ఆహ్వానించారు.సింగరేణి సంస్థ ఇప్పటికే తన మొదటి దశ 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్లలో 224 మెగావాట్ల ప్లాంట్లలను విజయవంతంగా పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న విషయాన్ని ఈ సందార్భంగా సింగరేణి అధికారులు వివరించారు. ఈనెల 25వ తేదీ లోగా టెండర్లు సమర్పించాలని, టెండర్లు ఖరారైన తర్వాత కచ్చితంగా ఏడాదిలోపు నిర్మాణాలు పూర్తి చేయాలని, నిర్మాణ దశలను బట్టి బిల్లులను ఎప్పటికప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించడం జరుగుతుందని సింగరేణి ఆర్థిక విభాగం అధికారులు వివరించారు.సింగరేణి సంస్థకు పని చేయడం ఒక మంచి అవకాశం గా తాము భావిస్తామని ప్రీ బిడ్ కు విచ్చేసిన ఏజెన్సీల వారు వివరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) శ్రీ మల్లెల సుబ్బారావు, జనరల్ మేనేజర్ (ఎఫ్ అండ్ ఏ) సుబ్బారావు, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్స్) ఫ్రిజరాల్డ్, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్.వి.కె.వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుల 75 వారోత్సవాలు

**దమ్మపేట, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** మండలంలోని బంజర గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల 75వ వారోత్స వాలను ఘనంగా నిర్వ హించారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ముందుగా సోయం గంగులు స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ కార్యదర్శి ఎస్ డి సలీం జెండావిష్క రించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా, నరాటి ప్రసాద్, యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ దమ్మపేట ప్రాంతంలో పేద ప్రజల పక్షాన గిరిజనులు పక్షాన వారి హక్కుల కోసం పోరాడిన నాయకుడు సోయం గంగులు అని తెలిపినారు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్వంచ డివిజన్ కేంద్రంగా నల్లమల్ల గిరిప్రసాద్ దళం లో పనిచేసే పేదలు గిరిజనుల పక్షాన అనేక వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీ నాయకత్వానికి దక్కుతుందన్నారు. వారి స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పోడు దారులకు అరకొర పట్టాలిచ్చి ఫారెస్ట్ అధికారులు మధ్యన గిరిజనులకు మధ్యన చిచ్చు పెట్టారన్నారు. గృహ లక్ష్మి పథఖానికి ఐదు లక్షలివ్వాలనడి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల సిపిఐ కార్యదర్శి ఎస్కె దస్తగిరి అశ్వరావుపేట కార్యదర్శి రామకృష్ణ సిపిఐ దమ్మపేట సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ ఏఐటియుసి నాయకులు బెజవాడ రాము మహిళా సంఘం నాయకురాలు జాన్ బి పద్దం విజయలక్ష్మి నక్క నాగమణి వీరలక్ష్మి సీనియర్ నాయకులు కుకలకుంట సత్యనారాయణ అశ్వరావుపేట నాయకులు రఫీ శోభను చెన్నారావు సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## గడప గడపకు బి.యస్.పి- అసెంబ్లీ కి ఆర్.యస్.పి

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీ లో గడప గడపకు బి.యస్.పి. అసెంబ్లీ కి ఆర్.యస్.పి కార్యక్రమాన్ని నిర్వహించిన పినపాక బి.యస్.పి శ్రేణులుబహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థిఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఐ.పి.యస్ వి.ఆర్.యస్ పిలుపు మేరకు గత పది రోజులుగా పినపాక నియోజకవర్గం లోని అన్నీ మండలాల్లో బి.యస్.పి నాయకులు విస్తృతంగా తిరుగుతు గడప గడపకు బి.యస్.పి అసెంబ్లీ కి ఆర్.యస్.పి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతి ఇంటికి గడపకుఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు సిఎం కావాలి అనే కరపత్రాలను పంచుతూ బి.యస్.పి సిద్ధాంతాలను ఆర్.యస్.పి త్యాగాలను తెలియజేస్తూ ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ రానున్న ఎలక్షన్ లో పినపాక అసెంబ్లీ గడ్డను బి.యస్.పి పార్టీ పాలించాలని వివరించారు. డా,, ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఐ.పి.యస్. ముఖ్యమంత్రి అయిన వెంటనే తెలంగాణ లో ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ పాఠశాలలు, ప్రతి పేద రైతుకు ఎకరం భూమి, బారు షాపులు బంధుచేసి పాల కేంద్రాల



ఏర్పాటు, విదేశీ విద్యా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, క్రీడాకారులకు ప్రత్యేక అవకాశాలు ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెడుతారు అన్నారు.ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ నల్లగట్ల రఘు జిల్లా ఉపాధ్యక్షులు కే వి రమణ జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ కేసుపాక కృష్ణ జిల్లా ఇ సి మెంబెర్ పాక వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గ ఇంచార్జి అల్లం కోటి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ మోహన్ ఉపాధ్యక్షులు జబ్బ కృష్ణ ప్రచార కార్యదర్శి పీక మల్లేష్ ఎస్ కె సలీం కంచర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్ సమ్మెకు అండగా సిపిఐ

**దమ్మపేట, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో అంగన్ వాడి. వర్కర్స్ అండ్ హెల్పర్స్ తలపెట్టిన సమ్మెను విజయవంతానికై సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అశ్వరావుపేట నియోజక వర్గం కార్యదర్శి ఎస్ డి సలీం యార్లగడ్డ



భాస్కరరావు దమ్మపేట సిపిఐ మండల కార్యదర్శి ఎస్కె దస్తగిరి ప్రజా సంఘ కార్యకర్తలు నాయకులు అంగనవాడి వర్కర్ల సమ్మెకు మద్దతుగా సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె షబీర్ పాషా మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు ఏఐటీయూసీ కార్యకర్తలు మహిళా సమాఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వారికి సంఘీభావం తెలిపినారు



## అంగన్వాడీ సిబ్బందికి మద్దతు తెలిపిన బియస్పి నాయకులు

**ఎబూర్గంపహాడ్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్)** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజార గ్రామ పంచాయతీ లో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న 3వ రోజు రిలే నిరహర దీక్షకు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బియస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల ప్రకారం మద్దత్తు తెలిపిన బియస్పి నాయకులు వారి న్యాయమైన కోరికలను నెరవేర్చాలని కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇ ఎస్ ఐ వంటి మౌలిక సదుపాయాలను కలిపించాలి అని ప్రభుత్వని డిమాండు చేసారు ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక ఒక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడదని తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకి అన్యాయం జరిగిందని బిఎస్పి నాయకులు చెప్పడం జరిగింది బిఎస్పి పార్టీ అధికారంలోకొస్తే కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తారని కనీస వేతనం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ నల్లగట్ల రఘు జిల్లా ఉపాధ్యక్షులు కే వి రమణ జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ కేసుపాక కృష్ణ జిల్లా ఇ సి మెంబెర్ పాక వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గ ఇంచార్జి అల్లం కోటి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ మోహన్ ఉపాధ్యక్షులు జబ్బ కృష్ణ ప్రచార కార్యదర్శి పీక మల్లేష్ ఎస్ కె సలీం కంచర్ల నవీన్ అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిసిటీ అండ్ బ్రాండింగ్ కమిటీ చైర్మన్ గా పొంగులేటి

**ఖమ్మం, సెప్టెంబర్ 13 (మనం బ్యూరో):** ఈ నెల 16,17,18వ తేదీల్లో హైదరాబాద్ లో జరుగనున్న సీడబ్ల్యూసీ సమావేశాలు, విజయ భేరి బహిరంగ సభ ఉన్న నేప ధ్యంలో టీపీసీసీ పలు కమిటీలు ప్రకటించింది. వీటిలో పబ్లిసిటీ



అండ్ బ్రాండింగ్ కమిటీ చైర్మన్ గా పొంగులేటిని నియమించారు. ఈ మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిండెంట్ బి. మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పొంగులేటి చైర్మన్ గా , మరో తొమ్మిది మంది కన్వీనర్లు గా, మరో ముగ్గురు సభ్యులుగా మొత్తం 13 మంది ఈ కమిటీ లో ఉన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తనను ఈ కమిటీలో చైర్మన్ గా నియమించినందుకు టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## గిరివికాసం, ట్రైకార్ పనులపై కలెక్టర్ సమీక్ష




**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం బ్యూరో) :** సంక్షేమ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో భద్రాచలం ఐటిడిఎ పీవో శ్రీ ప్రతీక్ జైన్ తో కలిసి గిరివికాసం, ట్రైకార్, ఆర్ టిపి, గిరిజన గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో సీఎం గిరివికాసం క్రింద రూ. 877.86 లక్షల కేటాయింపు జరగగా, ఇప్పటి వరకు రూ. 785.73 లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 271 బ్లాకుల్లో విద్యుద్దీకరణ, 224 మోటార్ల మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ట్రైకార్ క్రింద 2020-21 సంవత్సరానికి 451 యూనిట్ల లక్ష్యానికి గాను 417 యూనిట్ల మంజూరు చేసినట్లు, 220 యూనిట్లకు సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. సబ్సిడీ మంజూరయిన యూనిట్ల గ్రౌండింగ్ పూర్తిచేసి, యూసీ సమర్పించాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ కు సమస్యలు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలన్నారు. రూరల్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్లాన్ క్రింద జిల్లాలో 62 యూనిట్ల లక్ష్యం కాగా, 58 మంజూరులు చేసినట్లు, 53 యూనిట్లకు సబ్సిడీ విడుదల చేసినట్లు, 41 యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. మిగులు యూనిట్ల గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 66 ఎస్టీ గ్రామ పంచాయతీలకు నూతన భవనాల మంజూరు చేయగా, 60 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 6 చోట్ల ఇంకనూ ప్రారంభం కానట్లు ఆయన తెలిపారు. స్థల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కాని పక్షంలో మంజూరు రద్దు చేసి, అవసరమయిన వేరే గ్రామ పంచాయతీకి బదలాయించాలని ఆయన అన్నారు. పనుల పూర్తికి రోజువారి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీఓ విద్యాచందన, జెడ్పి సిఇఓ అప్పారావు, విద్యుత్ ఎస్ఇ ఏ. సురేందర్, ఎఫ్డివోలు, ఎఫ్ఆర్ఓలు, ఎంపిడివోలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సిఏ పనుల జాప్యంపై కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13 (మనంప్రతినిధి):** ఎస్ సి ఏ నిధులతో చేపట్టిన పనులతో చేపట్టిన పనులలో జాప్యం జరగడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో 2020-21, 21-22, 22-23 మూడు సంవత్సరాల్లో చేపట్టిన పనుల ప్రగతిపై వైద్య, విద్యా, పీఆర్, ఆర్ అండ్ బి,గిరిజన ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 35 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టినట్లు చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి చేపట్టిన పనులు ఎందుకు పూర్తి చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. టెండర్ ప్రక్రియలో కూడా జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినప్పటికి ఎందుకు పనులు పూర్తి చేయలేకపోతున్నారని, మీ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మంజూరు చేసిన నిధులకు సంబంధించి రికార్డులు పక్కా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ జి, వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆర్ అండ్ బి ఈ భీంలా, పీఆర్ ఈ ఈ శ్రీనివాసరావు, మంగ్యా, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ తనాజీ డీఈఓ వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# లే అవుట్ల అనుమతులను గడువులోకి ఇవ్వాలి : కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం సెప్టెంబరు 13(మనం బ్యూరో) :** లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం జిల్లా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (20) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన (8) దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి.అప్పారావు, పంచాయితీరాజ్ ఇ.ఇ కెవికె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర్లు, వెంకట్రాం, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ శ్రీనివాసులు, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరవధిక సమ్మెకు జెడ్పీ చైర్మన్ మద్దతు



**ఇల్లందు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఇఅంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ల నిరవధిక సమ్మె నేడు మూడవ రోజులో భాగంగా బుధవారం ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో గల ఐ.సీ.డీ.ఎస్ కార్యాలయం నందు గల దీక్షా శిబిరాన్ని నేడు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య సందర్శించి సంఘీ భావం తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ ల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేంతవరకు కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయల అందించడంతో పాటుగా, పెన్షన్, ఉద్యోగ భద్రత,ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షల రూపాయలతో పాటు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత,ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్,మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస రావు,ముక్తి కృష్ణ,కోరం సురేందర్, బానోత్ శారద, కిన్నెర నర్సయ్య,చెన్నూరి శ్రీనివాస్,చెన్నూరి కృష్ణ,ఈది గణేష్,గుగ్లోత్,నాగార్జున,ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్,పాయం ఆంజనేయులు,సప్పిడి ప్రవీణ్,బానోత్,రవి,మధురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 1న హైదరాబాద్లో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయండి

## – ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13 (మనంప్రతినిధి):** 'కాంస్టిట్యూషన్ అండ్ వుయ్ ద పీపుల్' అనే అంశంపై హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ ఒకటవ తేదీన ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో అత్యధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో జరిగిన సెమినార్ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నేడు దేశంలో రాజ్యాంగం పై తీవ్రమైన చర్చ జరుగుతున్నదని, దేశ పురోగతి వైపు ఆ చర్చను మళ్లించాల్సిన అవసరం ఉన్నదని, ఆ బాధ్యతను న్యాయవాదులు తలకెత్తుకోవాలని కోరారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, రాష్ట్ర నాయకుడు జె. శివరాం ప్రసాద్ ప్రసంగించారు. ఈ సమావేశంలో ఐ.ఏ.ఎల్. నాయకుడు వై. ఉదయ్ భాస్కర్, న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అనంతరం కొల్లి సత్యనారాయణను న్యాయవాదులు జి.కె.సంపత్ కుమార్, పసుపులేటి శ్రీనివాస్, సాదిక్ పాషా సన్మానించారు.ఈ సభకు ఐలు కోర్టు కమిటీ కార్యదర్శి కిలారు పురుషోత్తం స్వాగతం పలుకగా, కె.పుల్లయ్య అధ్యక్షత వహించారు. జిల్లా ఆఫీస్ బేరర్ సాదిక్ పాషా వందన సమర్పణ చేశారు.



# సీఎం కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రేగా కాంతారావు

**కరకగూడెం, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్):** సిఎం కేసీఆర్నుప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంతో సీఎం కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైద్య రంగానికి హబ్ గా నిలువనున్న ఖమ్మం..

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేట, ఆంధ్రప్రదేశ్ లోని సరిహద్దు జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం రోగులు వస్తున్నారు. దీంతో ఖమ్మం మెరుగైన వైద్యానికి కేంద్రంగా ఇప్పటికే గుర్తింపు పొందింది. వైద్య కళాశాల ప్రారంభం కానున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో ఖమ్మం వైద్య రంగానికి హబ్ గా నిలువనుంది.

### ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

రాష్ట్ర మంత్రులచే ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాల శంఖుస్థాపన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మంత్రుల ప్రవేశం, కళాశాల పరిశీలనలపై సూచనలు చేశారు. మద్దులపల్లి లో నర్సింగ్ కళాశాల స్థలాన్ని పరిశీలించారు. నర్సింగ్ కళాశాలకు 5 ఎకరాలు కేటాయించినట్లు, రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రుల పర్యటనకు అన్ని పనులు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం యూత్ ట్రైనింగ్ సెంటర్ లో నర్సింగ్ కళాశాల తాత్కాలిక నిర్వహణకు భవనాన్ని పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఐటిడిఎ పీవో ప్రతీక్ జైన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్ సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి




**కురవి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** అంగన్వాడీ వర్కర్స్ సమస్యల పట్ల ప్రభుత్వం తమ మొండివైఖరి వినాడి సమస్యలను పరిష్కరించే విధంగా సానుకూల చర్చలు జరపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలో మూడవ రోజు ఏఐటీయూసీ, సిఐటియుసి అనుబంధ అంగన్వాడి వర్కర్స్ సమ్మె కేంద్రాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేసి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి నెలకు 26 వేల వేతనం చెల్లించాలని, న్యాయమైన తదితర డిమాండ్స్ ను పరిగణలోకి తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ అధికారులకు చేదోడువాదోడుగా ఉంటూ ఎన్నికల సంబంధ విధులు నిర్వర్తించే అంగన్వాడీల పట్ల ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ,సమస్యలు పరిష్కరించే వరకు మీరు చేసే పోరాటాలకు సిపిఐ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ మల్లె పాక యాకన్న పోలేపాక వెంకన్న అంగన్వాడి వర్కర్స్ జిల్లా నాయకురాలు సరోజన తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్రం

## మహబూబాబాద్ లోఐటిడిఏ సాధనే లక్ష్యంగా పోరాడుదాం....

## తెలంగాణ గిరిజన సంఘం మాలోత్ కిషన్ నాయక్



**కురవి సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధిని విస్మరించి పోరాడి సాధించుకున్న హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ తెగల మధ్య విద్వేషాన్ని సృష్టించి లబ్ధి పొందాలని కుట్రలు చేస్తుందని, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్ నాయక్ విమర్శించారు. మణిపూర్ తరహాలో దేశ వ్యాప్తంగా ప్రజల మధ్య, తెగల మధ్య, వైరుధ్యం సృష్టించే కుట్రలు కొనసాగుతున్నాయని, గిరిజనులు అందరూ ఐక్యంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాలని కోరారు. గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. తండాల అభివృద్ధికి 'అభివృద్ధి మండలి' ఏర్పాటు చేసి బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం కొరకు జిల్లా కేంద్రంలో తక్షణమే ఐటీడీ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐటీడీఏ సాధన కోసం గిరిజనులు ఐక్యంగా ముందుకు రావాలని, కలిసికట్టుగా పోరాడి సాధించుకోవాలని కోరారు. ఈనెల రెండో వారంలో తమిళనాడు రాష్ట్రంలో జరుగు జాతీయ గిరిజన మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. మహాసభల విజయవంతానికి కురవి మండలంలోని తండాలలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భానుతుసీతారాం నాయక్, బానోత్ దేవా నాయక్, తేజావత్ రాజా నాయక్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల విద్యార్థి అదృశ్యం

## –క్షేమంగా ఇంటికి చేరుకున్న విద్యార్థి రోషన్



**కురవి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు తొర్రూరు మండలంలోని సోమవారపు కుంట తండా కు చెందిన ధరావత్ రామారావు కుమారుడు ధరావత్ రోషన్ మండలం కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే దినచర్యలో భాగంగా విద్యార్థుల అందరూ ఉదయం లేవగానే క్రీడా స్థలంలో వ్యాయామ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండగా రోషన్ హాజరు కాలేదు. దీంతో గమనించిన ఉపాధ్యాయులు రోషన్ గురించి ఆరా తీయగా రోషన్ పాఠశాల ప్రహరీ గోడ దూకి పరారైనట్లు గుర్తించారు. ఇట్టి విషయమై పాఠశాల ప్రిన్సిపల్ సరితకు సమాచారం అందించడం , మీడియాకు సమాచారం పొ క్కడంతో అప్రమత్తమైన ప్రిన్సిపల్ సరిత పాఠశాల సిబ్బంది సురేష్, శ్రీధర్, రాజులతో గాలింపు చర్యలతో పాటు రోషన్ కుటుంబానికి సమాచారం అందించారు. గాలింపు చర్యలో భాగంగా రోషన్ తన గ్రామ శివారు పంట పొలాల సమీపంలో దాగి ఉన్నట్లు గమనించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు రోషన్ ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో అదృశ్యమైన కథ సుఖాంతమైంది. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపల్ సరితను వివరణ కోరగా .. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ,విద్యార్థులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.



# విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుడి ఉదారత

**దంతాలపల్లి, సెప్టెంబర్13 (మనం న్యూస్):** ఉపాధ్యాయు విద్యార్థులకు నోట్ బుక్కులు,ప్యాడ్స్ స్టేషనరీ పంపిణీ చేశారు. బుధవారం ఎనమాల శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుని, పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ యస్ వాల్యా తండా పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల ప్యాడులు, పలకలు, నోట్ బుక్స్, పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. ఈ విధంగా తాను ఉపాధ్యాయ వృత్తి లోకి 29-12-2012 సంవత్సరం నుండి ప్రతి పుట్టినరోజుకు పాఠశాల విద్యార్థులకు బహుమతులు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నా కూతుర్లు ఎనమాల శ్రీకృతి, ప్రకృతి ఫిబ్రవరి 03 తారీకు, ఫిబ్రవరి 21 ఇద్దరి పుట్టినరోజు కూడా ఇలాగే మా పాఠశాలలో పిల్లలకు బహుమతులు ఇస్తున్నానన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తొర్రూరు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మండలంలోని వెలికట్ట గ్రామంలో రాపాక కలమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పరామర్శించారు అనంతరం ఝాన్సీ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలికట్ట గ్రామ వార్డు సభ్యులు, పబ్బాల రాము, దీకొండ రాధిక సంపత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్,గ్రామ ఉపాధ్యక్షులు కనుకుట్ల కుమారస్వామి,వడ్లకొండ యాకన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము సోమన్న, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎద్దు కొమురెల్లి, స్టార్ క్యాంపినర్ దీకొండ సంపత్, మండల్ యూత్ నాయకులు వీరమనేని రాజు, పల్లె మహేష్,ముద్రబోయిన మహేష్,అన్నపూరా మధు, చిర్రా అఖిల్, దడిగల యాకన్న, గొల్లపల్లి యాకన్న, వనపర్తి సంతోష్, సీనియర్ నాయకులు బందు శ్రీనివాస్,వనమాల శ్రీను, పోసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రో రైతు సేవా కేంద్రం ప్రారంభం



**కేసముద్రం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** కేసముద్రం స్టేషన్ నందుఉప్పరపల్లి రోడ్డు వద్ద నూతన ఆగ్రో రైతు సేవ కేంద్రము ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, ప్రాథమిక వ్యవసాయ సంఘం ధనసరి అధ్యక్షులు మర్రి రంగారావు, ఆత్మ చైర్మన్ మహబూబాబాద్ డివిజన్ చైర్మన్ పోలేపల్లి నెహ్రూ రెడ్డి , రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు ఊకంటి యాకూబ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, రైతు సోదరులు ఆగ్రో రైతు సేవ కేంద్రంలో విక్రయించే ఎరువులు విత్తనాలు పురుగుమందులు వాడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఏఓ కేసముద్రం బి వెంకన్న మాట్లాడుతూ ఎరువులు పురుగు మందులు మరియు విత్తనాల రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కే సముద్రం మాజీ అధ్యక్షులు మర్రి నారాయణరావు, ఎ. వీరు నాయక్, నిర్వాహకులు, కోతి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వ దృష్టి

## – ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య

**తొర్రూరు, సెప్టెంబర్ 13( మనం న్యూస్):** ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భవ్ పథకాన్ని ప్రవేశపెట్టగా వర్చువల్ పద్ధతిలో జరిగిన కార్యక్రమాన్ని బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది తిలకించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాట్లాడుతూ....క్షేత్రస్థాయిలో పల్లె దవాఖానలు, సబ్సెంటర్లు, పీహెచ్సీలు ఉత్తమ సేవలు అందించి రోగాలు ముదరకముందే చికిత్స అందిస్తుండగా.. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటుతో స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకంలో తెలంగాణ రాష్ట్రం చేరిందన్నారు.కొన్ని కేసులు ఆరోగ్య శ్రీలో కవర్ కానివి ఆయుష్మాన్ భారత్ కింద కవర్ అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మీరాజ్, డాక్టర్ మానస, ఆయుర్వేద వైద్యాధికారి నిరంజనీ జకోటియా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజురాయితీ కల్పించాలి



**గార్ల, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** జిల్లాఅధికారులు ఇచ్చిన ఉత్తర్వులను గార్ల మండలంలో అమలు అయ్యేలా చూడాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆద్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లాకోశాధికారి గండి సీతరాం, జిల్లాసహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్, జిల్లా కార్యవర్గసభ్యుడు తోడేటి రాము గార్ల మండలకేంద్రంలో బుధవారంనాడు యంఈఓ పూల్ చంద్ కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం స్పందించిన యంఈఓ వివిధ ప్రయివేటు పాఠశాలల యజమాన్యాలతో మాట్లాడి జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజురాయితీ కల్పించాలని ఆదేశించారు.. ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) సభ్యులు రూపన్ శంకర్, కునుమళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతే లక్ష్యం

.. హ్యూమన్ ట్రాఫికింగ్ పై విద్యార్థినులకు అవగాహన

..సోషల్ మాధ్యమాల్లో జాగ్రత్తలు పాటించాలి ...షీటీం ఎస్ఐ సునందా




**మరిపెడ, సెప్టెంబరు 13(మనం న్యూస్):** మహిళల రక్షణ, భద్రతకు పోలీసుల శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తోందని, సోషల్ మీడియాలో మహిళలు, విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ షీటీం ఎస్ఐ సునందా సూచించారు. బుధవారం ఆమె ఎస్పీ చంద్రమోహన్ ఆదేశానుసారం, సీసీఎస్ సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినీలకు హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా ఎంచుకున్న లక్ష్యాల దిశగా నిరంతరం శ్రమించాలన్నారు. ఆపద సమయంలో డయల్100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656935 లేదా క్యూఆర్ కోడ్ చేయాలని సూచించారు. అదే విధంగా వేధింపులకు గురి చేసినా ఫిర్యాదు చేయవచ్చని, అమ్మాయిలు మౌనంగా భరించవద్దని, ధైర్యంగా ముందుకి వచ్చి షీ టీం ని సంప్రదించాలన్నారు. యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా, అందరికి సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ రెసిడెన్షియల్ బాలికల హైస్కూల్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం సునీత, షీటీం సిబ్బంది ఏఎస్ఐ ఆనందం, ఉమెన్ పీసీ అరుణ, పీసీ రమేష్, ఏహెచ్టీయు డబ్ల్యూపీసీ ఊర్మిళ, భరోసా సిబ్బంది జయశ్రీ,, రేణుక మరిపెడ హెడ్ కానిస్టేబుల్ పి ఉమా మహేశ్వరరావు, బ్లూ కోర్ట్ పీసీ ముజాఫర్ పాల్గొన్నారు.

# భళా.. గాయత్రి

– జర్పుల తండాలో విద్యాకుసుమం

– నీట్ లో ఉత్తమ ప్రతిభ.. ఎంబీబీఎస్ సీటు కైవసం

– అభినందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

**మరిపెడ, సెప్టెంబరు 13(మనం న్యూస్):** సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన యువతి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుంది. ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా కఠోర సాధన చేసింది. చివరకు నీట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబర్చి ఎంబీబీఎస్ కన్వీనర్ కోటాలో సీటు సంపాదించింది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జర్పుల తండాకు చెందిన జరుపుల నెహ్రూ అరుణ దంపతుల కుమార్తె జరుపుల గాయత్రి. చిన్ననాటి నుంచి చదువుపై ఉన్న మక్కువతో భవిష్యత్ లో డాక్టర్ కావాలనుకుంది. అనుకున్నదే తడవుగా ఆ దిశగా తల్లిదండ్రుల ప్రొత్సాహంతో 2023 నీట్ పరీక్ష రాసి అందులో ర్యాంక్ సాధించింది. ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుకొని నీట్ ర్యాంక్ సాధించిన గాయత్రిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు బుధవారం బీచ్ రాజ్ పల్లిలో అభినందించి శాలువాతో సత్కరించారు. ఆమె కృషి పట్టుదలను చూసి ఆమెకు రూ. 5వేల ఆర్థిక ప్రోత్సాహన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురుకులాల్లో విద్యావ్యవస్థ మెరుగైందని, నాణ్యమైన విద్యలో ప్రభుత్వ గురుకులాలు కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడి ముందంజలో దూసుకెళ్తున్నా యన్నారు. అందుకు గ్రాయత్రే ప్రత్యక్ష ఉదాహరణ అని, ప్రభుత్వ గురుకులంలో చదివి నేడు ఉన్నత మైన విద్య ఎంబీబీఎస్ లో సీటు సంపాదించిందన్నారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని, ప్రభుత్వం తరపున అన్ని రకాల యూనివర్సిటీలు, కళాశాలలు జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు జరుగుతున్నా యన్నారు. రానున్న ఐదేళ్లలలో విద్య వ్యవస్థలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.



# అంగన్వాడీ ఉద్యోగుల ను పర్మినెంట్ చేయాలి

... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య



**తొర్రూర్, సెప్టెంబర్ 13( మనం న్యూస్):** అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య డిమాండ్ చేశారు.బీజేపి ఆధ్వర్యంలో ఈ రోజు తొర్రూర్ లో స్థానిక గెస్ట్ హౌస్ వద్ద అంగన్వాడీ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ పాలన లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంత్రుప్తి తో ఉన్నారని తెలిపారు.గత కొద్ది రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలపై సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ వారి ఉద్యమాన్ని పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తూ మొండి పట్టుదల కు పోతోందని ఇది సరియైనది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఉద్యోగులు చట్ట బద్ధంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని బెదిరింపులకు గురి చేయడం, సూపర్వైజర్ లో ద్వారా అంగన్వాడీ సెంటర్ లో తాళాలు పగులగొట్టించడం వంటి, ఉద్యోగాలు తీసెస్తామంటూ బెదిరింపులకు గురి చేయడం వారి హక్కులను కాల రాయడమేనని అని తెలిపారు.అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె కు బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని,వారి కోర్కెలు తీర్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పని చేసే పార్టీకే ప్రాధాన్యం

**– అభివృద్ధి సంక్షేమం చూసే చేరికలు**

**– కార్యకర్తలకు అండగా నిలుస్తాం**

**– డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



**మరిపెడ, సెప్టెంబరు 13(మనం న్యూస్):** రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరు చూసి, జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి చేరుతున్నారని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలబడతామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని సీతారాంపురం ప్రాంతానికి చెందిన సుమారు 200మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి చేరారు. వారికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతోందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, ఓడిసియమ్ఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాలాజి, 3 వార్డు కౌన్సిలర్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, 4వ కౌన్సిలర్ మాచర్ల స్రవంతి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మగౌరవంతో జీవించే విధంగా తీర్చిదిద్దాలి

**డీఈవో రామారావు**



**మహబూబాబాద్, సెప్టెంబర్: 13 (మనం న్యూస్)ః** సాంఘిక శాస్త్ర బోధనలు కేశవ ఫలితాలు సాధించి విద్యార్థులు ఆత్మగౌరవంతో జీవించే విధంగా బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పేర్కొన్నారు బుధవారం ఉన్నతి శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ సిహెచ్ మధు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు హాజరై మాట్లాడుతూ సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే విషయ అవగాహన సాంఘిక చైతన్యానికి నాంది కావాలని అన్నారు పాఠశాలలో నే ర్చుకున్న విద్య సామాజిక విలువలతో సమాజానికి ఉపయోగపడాలని ఆదేశించారు. మూడు రోజుల శిక్షణ నేర్చుకున్న అంశాలు విద్యార్థులలో జీవన నైపుణ్యాన్ని ఆత్మగౌరవాణి అందించే విధంగా తీర్చిదిద్దాలని. తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్లానింగ్ అధికారి సుధాకర్ విషయాన్నిపుణులు పూజారి వీరయ్య ఎండి బాబు బలి శ్రీశైలం రమేష్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం జిల్లా కన్వీనర్ గా రాము నాయక్



**మహబూబాబాద్, సెప్టెంబర్: 13 (మనం న్యూస్)ః** మహబూబాబాద్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా కన్వీనర్ గా రామన్న ఎన్ను కున్నారు. బుధవారం జిల్లా కన్వీనర్ మూడు బాలు చౌహాన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీగా లావుడియా రామనాయక్ ను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా మూడు బాలు చోహాన్ మాట్లాడుతు . ఈ యొక్క సంఘాన్ని ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లి బంజారా జాతి యొక్క కీర్తిని చాటుటకు ప్రతి ఒక్కరు తమ బాధ్యత యుతంగా కృషిచేసి రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా బంజారల సాంప్రదాయాలను సంస్కృతిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘాన్ని నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొరివి మండలం అధ్యక్షుడు బాణోత్ రాము,రాజు ,పరిమేష్ పాల్గొన్నారు.

# పిసిసిని తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటు.

## గార్ల మండలం కు కొత్త అధ్యక్షులు నియమించాలి
## వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ గౌడ్



**గార్ల, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** రాష్ట్ర జిల్లా పిసిసిలను తప్పుదోవ పట్టించే విధంగా నూతన అద్యక్షులుగా ధనియాకుల రామారావును ఎన్నుకున్నారని మంగళవారం రామారావు విలేఖరుల సమావేశంలో చెప్పుకోవడం సిగ్గుచేటని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారంనాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధనియాకుల రామారావు అటు పిసిసి సభ్యులను ఇటు మీడియాను తప్పుదోవ పట్టించే విధంగా ఇచ్చిన పత్రికా ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 18న రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కమిటీలను రద్దుచేస్తూ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు కొత్త కమిటీలను నియమించాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నట్లు ఆయన అన్నారు. గార్ల మండలంలో ధనియాకుల రామారావు ఎన్నిక కాలేదని నేటి వరకు రద్దయిన కమిటీలే కొనసాగుతున్నాయని, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ మాజీ ఎంపీపీ ఎంపిటిసి మాలోత్ వెంకట్ లాల్ జాతీయ శృక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగంలు స్పష్టం చేశారు.మండల కమిటీలు రద్దు అయిన తర్వాత కొత్త కమిటీని నియమించుటకు జిల్లా అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో పేర్లను పరిశీలించడం జరిగిందని ఇక కొత్త అధ్యక్షులను ఎవరిని నియమించలేదని మండల మాజీ అధ్యక్షుడు తన ఒంటెద్దు పోకడా లతో పార్టీని నష్టపరుస్తూ ఇష్టానుసారంగా స్థానికంగా ఉండకుండా ,ఎప్పుడైనా పార్టీ కార్యక్రమాలు చేస్తే ముఖ్యులకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవటం పార్టీ కార్యకర్తలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అన్నారు.అదేవిధంగా పార్టీని నష్టపరుస్తూ విచ్చిన్నం చేయుటకు చేసే వ్యక్తి నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు పని చేసే పరిస్థితులు లేవని అందువల్ల వెంటనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పెద్దలు జిల్లా కమిటీ అధ్యక్షులు స్పందించి మండల కమిటీ కార్యకర్తల అభిస్తం మేరకు కొత్త కమిటీ వేయాలని లేనిచో పార్టీకి భారీ నష్టం జరిగే అవకాశం ఉందని తర్వాత రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం మండలంలో ఉన్న 20 పంచాయతీల నుండి ఒక నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని వారు అధిష్టానాన్ని కోరారు, ఈ పత్రిక సమావేశంలో గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ఎంపిటిసి పసుపులేటి రామారావు , బాపన్ పల్లి సుందర్ ,ఎద్దు రవి, జి కొండ రాము, సయ్యద్ హకీమ్, లింగాల జెన్నయ్య, మన్నేపల్లి శ్రీనివాస్,హరి,పొలంపల్లి బిక్షపతి, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## వడ్డేకొత్తపలిలో బిఆర్ఎస్ కు భారీ షాక్

### కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది, బుధవారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి, బొత్తలతండా, భద్రు తండాల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు, వడ్డేకొత్తపల్లి మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, నాయకులు బండారు వెంకన్న, దంతాలపల్లి ఉపేందర్, వార్డు సభ్యులు దండుగల నరసమ్మ, దంతాలపల్లి ఎల్లయ్య, మాలోత్ సోమ్లు తో పాటు యువజన నాయకుడు చట్టు యాకన్న కు ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరాయి,ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ సభ్యులు నిరంజన్ రెడ్డి,మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, చేరిన వారిలో దండుగల ఎల్లయ్య, తురక భాస్కర్, దూదేకుల సైదులు, భాషబోయిన యాకన్న, తురుక సుధాకర్, గూగులోత్ సోమన్న, జాటోత్ బాలాజీ, గుగులోత్ బాలాజీ, వల్లూరి యాకయ్య, తదితరులు ఉన్నారు.

# పేదింట దీపం సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమం
- 5మండలాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- 210 మందికి అందజేత

డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, సెప్టెంబరు 13(మనం న్యూస్):** సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే టాప్ గా ఉందని, రాష్ట్రం ఏర్పాటైయ్యాకా సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివద్ధిని పెంచుతూ, సంపదను పంచుతూ నిరుపేదల ఇంట్లో వెలుగులు నింపుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో మరిపెడ, దంతాలపల్లి, సీరోలు, కురవి, చిన్న గూడూరు మండలాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల అందజేత కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఐదు మండలాలకు చెందిన మొత్తం 210మంది మరిపెడ 64, దంతాలపల్లి 37, సిరోల్ 44, కురవి 60, చిన్నగూడూర్ 5 చెక్కులను లబ్ధిదారులకు అందించి మాట్లాడారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తోంన్నారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో సీఎం కేసీఆర్ పెద్ద మనసు కలిగిన వ్యక్తి అని, అనేక పథకాలు రూపకల్పన చేసి ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగు పర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆడపిల్ల పెండ్లికి కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష 116 రూపాయలు, గర్భం దాల్చితే అంగన్వాడి ద్వారా పోషకాహారం, ప్రభుత్వం ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత కాన్పు, అనంతరం కేసీఆర్ కిట్టు, ఆడబిడ్డ పుడితే రూ.13 వేలు, మగ బిడ్డ పుడితే రూ.12 వేలు, ఆయాబిడ్డలు చదువుకోడానికి ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడే వరకు ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడిన కాపాడుతూ వారికి అన్ని తానే నిలిచింది ఒక తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవికువూర్, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్, డోర్నకల్ జడ్పీటీసీ కమలా రామనాథం, వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, మరిపెడ తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, నాలుగు మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు...

### –డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రామచంద్రు నాయక్.



**దంతాలపల్లి, సెప్టెంబర్13 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న మూడవరోజు నిరవధిక సమ్మెలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రామచంద్రనాయక్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మెకు మద్దతుగా బుధవారం పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్న వారంతా మహిళలు, బడుగు బలహీన వర్గాల దళితులు, పేదలేనని ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్నారని, వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు ఏమి రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించలేదని అన్నారు, మధ్యకాలంలో రాష్ట్ర అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,వారికి కానీస వేతనం26వేలు ఇవ్వాలని అన్నారు వారికి కేంద్రం ప్రకటంచిన అలెవెన్సు కూడా ఇవ్వకుండా రాష్ట్రప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నారు,నిధులను దారిమల్లిస్తున్నదని అన్నారు,అంగన్వాడీల కు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు,రాబోయే ఎన్నికల్లో కెసిఆర్,బి ఆర్ యస్ పాలనను ప్రజలు బొంద పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ని అధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మీకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టు నాయక్,దంతాలపల్లి ఎంపిటీసి నెమ్మది యకయ్య,నాయకులు తండా రాములు,ప్రసన్న కుమార్,అంగన్వాడీలు అధ్యక్షులు అనుమండ్ల రమాదేవి,ధర్మారాపు విజయ,మంజుల,హెల్పర్స్ పంతం వెంకటలక్ష్మి,బుర్ర ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## టెట్ ఎగ్జామ్స్ సెంటర్లను పరిశీలించిన కమిషనర్



**తొర్రూర్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని టెట్ ఎక్సమ్ సెంటర్లను మున్సిపల్ కమిషనర్ సరస్వతి బుధవారం టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు శానిటేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 15వ తారీఖున జరిగే టెట్ ఎక్సమ్ తొర్రూర్ నందు రెండు సెంటర్లలో ఎగ్జామ్ నిర్వహణ జరుగుతుందని కావున టెట్ రాసే అభ్యర్థులు అందరూ తమకు కేటాయించిన సెంటర్ల యందు హాజరు కావాలన్నారు. శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెంటర్ యందు . అభ్యర్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సిబ్బందికి తెలియ జే శాం ్ ం . . కార్యక్రవ ంలో మేనేజర్ కట్టా స్వామి హెల్త్ అసిస్టెంట్ రాజు ఉపాధ్యాయ ులు పాల్గొన్నారు